క్లుప్తంగా

ఆడవరంలో బొమ్మలకొలువు



బొమ్మల కొలువు నిర్వహిస్తున్న దృశ్యం

గార: మండలంలోని ఆడవరం ప్రాథమిక పాఠశాలలో బుధవారం బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం బోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు చంద్రయాన్‌–3 మాదిరి బొమ్మతో పాటు వివిధ రకాలైన బొమ్మల ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

పీఎంఈజేపీ యూనిట్లు పరిశీలన



పేపర్ ప్లేట్ యూనిట్ పరిశీలిస్తున్న పీడీ విద్యాసాగర్

గార: మండలంలోని డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీఎంఈజేపీ యూనిట్లును డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్ బుధవారం పరిశీలించారు. అంపోలులోని గొండు సుజాత ఏర్పాటు చేసిన పేపర్ ప్లేట్ల యూనిట్, గొంటి పంచాయతీలో శిమ్మ జానకి డీజే సౌండ్ సిస్టమ్‌ను పరిశీలించారు. యూనిట్ పరిస్థితి, ఆదాయ మార్గాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తూలుగులోని ఫౌల్ట్రీ ఫారమ్‌ను సందర్శించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏడీ సన్యాసిరావు, ఏసీ కొండలరావు, బసవరాజు, ఏపీఎం భాగ్యలత తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం



విద్యార్థులకు నీతి కథలు వివరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: గ్రంథాలయాలతో విజ్ఞాన సముపార్జన చేయవచ్చని జిల్లా గ్రంథాలయ లైబ్రేరియన్ ఎస్వీ రమణమూర్తి, డిప్యూటీ లైబ్రేరియన్ వీవీజీఎస్ శంకరరావులు పేర్కొన్నారు. దసరా సెలవుల సందర్భంగా నాల్గో రోజు శిక్షణా శిబిరాన్ని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయానికి చిన్నారులు, విద్యార్థులు రావడం వలన జాతీయ నాయకులు, స్వాతంత్రోద్యమ నాయకులు, దేశభక్తుల చరిత్రలు తెలుసుకోవచ్చన్నారు. కథలు, నీతి కథలు తెలుసుకోవడం ద్వారా ఏది మంచి, ఏది చెడు అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పి.రామ్మోహనరావు, కల్యాణి, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు



తాగునీటి కుళాయిలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని లోపెంట పంచాయతీ కరగానిపేట గ్రామంలో జల్‌జీవన మిషన్ నిధులు రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన ఇంటింటికీ కుళాయిలను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటికీ తాగునీటిని అందించేందకు ప్రభుత్వం అన్ని చర్యలూ చేపడుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సూర్యనారాయణ, జేఈ శివబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠకుల సంఖ్య పెరగాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న గ్రంథాలయ కార్యదర్శి కుమార్‌రాజు

రణస్థలం: గ్రంథాలయాల్లో పాఠకుల సంఖ్య పెరగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు అన్నారు. మండల కేంద్రంలోని రణస్థలం శాఖా గ్రంథాలయాన్ని బుధవారం వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రోజువారి రిజిస్టర్‌ను పరిశీలించారు. గ్రంథాలయ పన్ను బకాయిలను వసూలు చేయాలని సూచించారు. పాఠకులతో మాట్లాడి గ్రంథాలయంలో లభించే పుస్తకాలు, ఇంకా సేకరించాల్సిన పుస్తకాలపై ఆరా తీశారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా అన్నీ కాంపిటేటివ్ పుస్తకాలు ఉంటాయని చెప్పారు. తోటి స్నేహితులతో మాట్లాడి గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. గ్రంథాలయాధికారి పి.వరలక్ష్మి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజలకు రక్ష



ఎచ్చెర్ల: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



జి.సిగడాం: పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమణమూర్తి



ఎచ్చెర్ల క్యాంపస్: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల: లావేరు మండలం లక్ష్మీపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామంలో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సీతంనాయుడు, పార్టీ మండల అధ్యక్షులు దన్నాన రాజీనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, ఎంపీడీఓ సురేష్, వైద్య సిబ్బంది, సర్పంచ్ కె.ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

జి.సిగడాం: ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని డీఆర్‌వలసలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని అన్నారు. స్థానిక సర్పంచ్ కుమరాపు శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కుమరాపు రమేష్‌నాయుడు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డొల వెంకటరమణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

రణస్థలం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి తెలిపారు. మండలంలోని కొవ్వాడ మత్స్యలేశంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య రీత్యా.. నిపుణులైన వైద్యులను గ్రామాలకు పంపించి ఉచితంగా వైద్యం అందిస్తుందన్నారు. 315 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. 60 మందికి కంటి పరీక్షలు చేపట్టి.. 20 మందికి కళ్లద్దాలు అందించారు. ఇద్దరికి కంటి పరీక్షలకు, 9 మందికి ఆరోగ్యశ్రీకి రిఫర్ చేశారు. పాతర్లపల్లి పీహెచ్‌సీ వైద్యులు కృష్ణచైతన్య, ఈఓపీఆర్డీ ప్రభాకరరావు, సర్పంచ్ అల్లిపల్లి అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు బడి రాంబాబు, మైలపల్లి పట్టయ్య, అల్లిపల్లి రాముడు తదితరులు పాల్గొన్నారు.

జరజాంలో..

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలం జరజాం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి ప్రారంభించారు. స్థానికంగా గుర్తించిన రోగులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, ఎంపీటీసీ సీరపు శ్రీరామ్మూర్తి, వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం



శ్రీకాకుళం(పీఎన్‌కాలనీ): కంటి పరీక్షలను పరిశీలిస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు



గార: వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న దృశ్యం

గార: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తోందని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మండలంలో అంపోలు పంచాయతీలోని చల్లపేట సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిపుణులైన వైద్యులతో రోగులకు పరీక్షలు చేయడం జరుగుతోందన్నారు. ఉచితంగా మందులు అందజేయడంతో పాటు అవసరమైన వారికి ఉన్నతమైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్, సర్పంచ్ జయరాం, మండల పార్టీ అధ్యక్షుడు పీస గోపి, అరవల రామకృష్ణ, డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందని, అందుకే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తోందని యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని గుజరాతీపేట–1 సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల వద్దకే వైద్యం, ప్రజల సంరక్షణ కోసమే ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంధవరపు ప్రసాద్, అరుణ్‌కుమార్ గుప్తా, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: రాష్ట్రంలో ప్రజల చెంతకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. దాలెమ్మరాజువలస గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ పల్లెకు విద్య, వైద్యం, తాగు, సాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకం ప్రజలకు చేరవయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్‌ఎంపీపీ మీసాల రాంబాబు, స్థానిక సర్పంచ్ కుమరాపు శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కుమరాపు రమేష్‌నాయుడు, పార్టీ నాయకులు రామమూర్తినాయుడు, నాగభూషణనాయుడు, ఉపసర్పంచ్ కుమరాపు కుమారి, చందక సతీష్, బాలి రంగయ్య, ఏఈఈ శ్రీవల్లి, ఏఓ యర్రా శారద తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పథకాలు అమలు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న రామ్‌మనోహర్ నాయుడు

గార: రాష్ట్రంలో కుల, మత, ప్రాంత, పార్టీల భేదాలు లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మండలంలోని శ్రీకూర్మం పంచాయతీ మెండపేట, రాళ్లపేట, అయ్యవారిపేట, సుంకరిపాలేం గ్రామాల్లో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సిఫార్సులకే ప్రాధాన్యత ఇచ్చేవారని, ఈ ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలు ఇంటి వద్దకే పథకాలు వస్తున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, జేసీసీ అధ్యక్షుడు కొయ్యాన నాగభూషణం, సర్పంచ్ గోరు అనిత, అందవరపు బాలకృష్ణ, యాళ్ల నారాయణమూర్తి, కోట రామారావు, ఊట అప్పలనాయుడు, బరాటం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన డీసీసీ అధ్యక్షుడు



రుద్రరాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పేడాడ తదితరులు

శ్రీకాకుళం అర్బన్: ఇటీవల డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పేడాడ పరమేశ్వరరావు బుధవారం పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజును విజయవాడలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సనపల అన్నాజీరావు, పైడి నాగభూషణరావు తదితరులు ఉన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోచారెడ్డి రాకేష్ని సైతం ఆంధ్రరత్న భవన్‌లో వీరంతా మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితో పాటు కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకుడు బమ్మిడి గంగాధర్ ఉన్నారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

దేశ నాయకుల త్యాగాలు స్ఫూర్తిదాయకం



ఎచ్చెర్ల: ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, అధికారులు



జి సిగడాం: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎచ్చెర్ల: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నా భూమి.. నా దేశం శిలాఫలకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ప్రతీ భారతీయ పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, నేల అందించాలన్నారు. నిరంతరం దేశాన్ని రక్షిస్తున్న వీరుల గాథలు భావితరాలకు తెలియజేయాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులను సన్మానించారు. ఎంపీడీఓ రమాదేవి, ఈఓపీఆర్డీ ఈశ్వరమ్మ, మూగి శ్రీరాములు, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

జి.సిగడాం మండలంలో..

జి.సిగడాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నా భూమి.. నా దేశం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కలశాలతో భారీ ర్యాలీ చేపట్టారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, ఎంపీడీఓ నిర్మల, వైస్ ఎంపిపి తోలేటి వెంకటరావు, సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కీర్తి తవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణదేవిగా అమ్మవారు



ఎచ్చెర్ల క్యాంపస్: పూడివలసలో అమ్మవారు



ఎచ్చెర్ల: ప్రత్యేక పూజలను అందుకుంటున్న అమ్మవారు

ఎచ్చెర్ల క్యాంపస్: దుర్గాదేవి ఆలయాల్లో, మండపాల్లో శరన్నవరాత్రులు ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఫరీదుపేట, కొయ్యారాళ్ల, కుశాలపురం, కేకేపేట, కింతలిమిల్లు తదితర గ్రామాల్లోని ఆలయాల్లో దుర్గాదేవిని అన్నపూర్ణదేవిగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎచ్చెర్ల, పూడివలస, పొన్నాడ, కుశాలపురం, చిలకపాలెం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు.

దుర్గాదేవికి పూజలు..

ఎచ్చెర్ల: లావేరు గ్రామంలోని కనకదుర్గ ఆలయంలో బుధవారం 4వ రోజు దుర్గాదేవికి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

గృహ సారథులు, కన్వీనర్లతో సమావేశం నేడు

శ్రీకాకుళం రూరల్: వై నాట్ 175 అంశంపై గురువారం మధ్యాహ్నం 3 గంటలకు అరసవల్లిలోని సన్‌రైజ్ హోటల్‌లో శ్రీకాకుళం రూరల్ మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దన్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

'పసిపిల్లల ప్రాణాలు తీయడం సరికాదు'



నిరసన ప్రదర్శన చేపడుతున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: పాలస్తీనా, ఇజ్రాయెల్ వివాదంలో పసిపిల్లల ప్రాణాలు తీయడం సరికాదని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు ధ్వజమెత్తారు. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అలియన్స్ అయిన బీఎస్ఎన్ఎల్ ఈయూ ఆలిండియా పిలుపు మేరకు బుధవారం శ్రీకాకుళంలోని సంచార భవన్ వద్ద భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ఈయూ అధ్యక్ష, కార్యదర్శులు మాతల గోవర్ధనరావు, పోలాకి వెంకటరావులు మాట్లాడుతూ పాలస్తీనా సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం అందరికీ మంచిదన్నారు. యుద్ధం ద్వారా ఆస్తి, ప్రాణ నష్టం సంభవిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన ప్రదర్శనలో బీఎస్ఎన్ఎల్ ఈయూ నాయకులు ఎస్.అభిమన్యు, లక్ష్మి, అరుణ, యూ.సురేష్, ఎం.వెంకటరావు, వెలమల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

• భక్తిశ్రద్ధలతో పూజలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్ని ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఆలయాల్లో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. పలుచోట్ల విశేష, కుంకుమ పూజలు చేపడుతున్నారు. మండపాల్లో భవానీ భక్తులు పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం కల్చరల్: లలితా దేవికి సహస్ర దీపాల సేవ



శ్రీకాకుళం కల్చరల్: గోవిందనగర్ కాలనీలో రాజరాజేశ్వరిదేవి



శ్రీకాకుళం కల్చరల్: మహాలక్ష్మిగా విజయదుర్గ



శ్రీకాకుళం కల్చరల్: మొండేటి వీధిలో మహాలక్ష్మిగా లలితాదేవి



శ్రీకాకుళం కల్చరల్: విజయ గణపతికి హోమం నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలో సహస్ర మారేడు దళాలతో ఉమాదేవికి పూజలు



శ్రీకాకుళం కల్చరల్: అన్నపూర్ణగా దుర్గా మహాలక్ష్మి



గార: రామచంద్రాపురంలో కుంకుమార్చనలు చేపడుతున్న దృశ్యం

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర తెలగ సంఘం నాయకుడు పీవీఆర్

జి.సిగడాం: రాష్ట్రంలోని తెలగ కులస్తులకు బీసీ రిజర్వేషన్ కల్పించేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలని ఉత్తరాంధ్ర తెలగ సంక్షేమ సంఘం నాయకుడు పల్లంటి వెంకటరమణ (పి.వి.ఆర్) పిలుపునిచ్చారు. మండలంలోని నాగులవలస గ్రామంలో సర్పంచ్ బత్తుల వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజవర్గంలోని జి.సిగడాం మండలం, విజయనగరం జిల్లా సంతకవిటి, రాజాం మండలాలకు చెందిన తెలగ కులస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఆర్ మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో తెలగ కులస్తులకు చేయూత ఇచ్చేందుకు చర్యలు చేపట్టారని, ఆయన మరణం తరువాత ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదన్నారు. తెలగ కులస్తులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలా న్యాయం చేయాలని కోరారు. తమ కులంలో ఎంతో మంది నిరుపేదలు ఉన్నారన్నారు. పెద్ద చదువులు చదువుకున్నా ఓసీ రిజర్వేషన్ కావడంతో ఉద్యోగాలు రాక ఇబ్బంది పడుతున్నామన్నారు. తమను బీసీ జాబితాలో చేర్పించి అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. దీని కోసం ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు పాదయాత్ర చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలగ కులస్తుల సంఘం జిల్లా అధ్యక్షుడు రొక్కం సూర్యప్రకాశరావు, కాయల వెంకటరమణ, బత్తుల సన్యాసిరావు, బాలబొమ్మ వెంకటేష్, చందనాల రంగారావు, పిల్లల శివకుమార్, తిరుమరెడ్డి గౌరీశంకరావు, పైడి శ్రీనివాసరావు, చిన్నశ్రీను, కోటేశ్వరావు, ధారబోయిన ధర్మారాజ్, గర్లంకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ధర్మాన పరామర్శ

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ నాయకుడు చల్లా శ్రీనివాసరావు మాతృమూర్తి చల్లా జయలక్ష్మి ఇటీవల మృతి చెందారు. దీంతో వారి కుటుంబాన్ని మంత్రి ధర్మాన ప్రసాదరావు బుధవారం పరామర్శించారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్ధనరావు, ఉకలాపు గోవిందరావు, గుడ్ల దామోధరరావు తదితరులు ఉన్నారు.